



**గిలిగింతలు పెడుతూనే హద్దులు తెలిపే కథ**



“అక్కా! నీకు ఫోన్” లయకరి నవ్వుతూ కార్డ్‌లెస్ ఫోన్ అందించింది.

వార్డ్ రోబ్ సర్దుతున్న లాస్యప్రియ చెల్లాయి చేతిలోనుండి ఫోన్ అందుకుంది.

ఆటపట్టిస్తున్నట్టు నవ్వుతూ గదిలో నుండి బయటికి వెళ్లింది లయకరి.

“హలో” అంది లాస్యప్రియ.

“ప్రియా! సాయంత్రం సరదాగా బయటికి వెళదామా?” అవతలినుంచి మృదువుగా వినిపించింది.

# మధురం

ఎవరు మాట్లాడుతున్నారో ఆమెకు కొద్దిక్షణాల తర్వాత అర్థమైంది.

ఆమె మౌనంగా ఉండడంతో అటువైపు నుండి “హలో” అన్నాడు షణ్ముఖసాయి.

“ఊ” అంది ఆ క్షణంలో అంతకుమించి ఏం మాట్లాడాలో తోచక.

“సాయంత్రం నాలుగు గంటలకు మనం కలుసుకుందాం. ఎక్కడ కలుసుకుందామో నువ్వే చెప్పు”

అతని మాటలకు లాస్యప్రియ భృకుటి ముడివడింది.

“కలుసుకోవడమెందుకు?” మనసులోని అయిష్టం చిరాకు రూపంలో కంఠంలో ధ్వనించకుండా సౌమ్యంగా అడిగింది.

## జి.అరుణ

అవతలి నుండి షణ్ముఖ సాయి నవ్వాడు.

“మనం కాబోయే భార్యాభర్తలం. పెద్దవాళ్లు మనిద్దరికీ నిన్న ఎంగేజ్‌మెంట్ చేశారు. పెళ్లికి ఇంకా నెలా పదిహేనురోజులు గడువుంది. పెళ్లయ్యే వరకు రోజూ సరదాగా కలిసి మాట్లాడుకుందాం”

అతని మాటలకు కొద్దిక్షణాలు ఆలోచించింది లాస్యప్రియ.

“సాయంత్రం వరకు ఎందుకు? ఇప్పుడే కలుసుకుందాం”

“ఓకే! అయామ్ రెడీ! ఇవాళ ఇద్దరికీ సెలవు కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేదు. ఎక్కడ కలుద్దాం?” హుషారుగా అడిగాడు.

ఆమెతో సాయంత్రం వరకు కలిసి ఉంటున్నానన్న భావన అతని మనసును ఆనందంతో ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.

“మా ఇంటికి రండి” వెంటనే జవాబు చెప్పింది.

“మీ ఇంటికా?” అతని గొంతులో నిరుత్సాహం ధ్వనించింది.

“అవును”

కొద్దిక్షణాలు నిశ్శబ్దంగా ఉండిపోయాడు.

“సరే! నేను అరగంటలో వచ్చేస్తాను. రెడీగా వుండు” ఫోన్ డిస్కనెక్ట్ చేశాడు.

చెప్పినట్లుగానే అర్ధగంటలో వచ్చాడతను.

చిన్న కూతురు లయకరి కంప్యూటర్ క్లాస్‌కు వెళ్లిన తర్వాత గేటు వేసి లోపలికి వచ్చింది మీనాక్షి. ఇంటి ముందు బైక్ ఆగిన శబ్దం విని అటువైపు చూసింది ఆ ఇల్లాలు.

కాబోయే అల్లుడ్ని చూసి ఒక్కక్షణం తడబడిందామె.

షణ్ముఖసాయి వస్తాడని చెబితే తల్లి స్పెషల్స్ తయారుచేయాలని హైరానాపడుతుందన్న భావంతో లాస్య



ప్రియ ఈ విషయం చెప్పలేదు.

త్వరత్వరగా గదిలోకి వచ్చిన తల్లి వైపు చూసింది లాస్య.

చెల్లాయి డ్రెస్‌మీద మిర్రర్ వర్క్ చేస్తోందామె శ్రద్ధగా.

"అల్లుడుగారు వచ్చారు. లోపలికి రమ్మని చెప్పమ్మా" ఆనందంతో ఉబ్బితబ్బిబ్బవుతూ చెప్పింది.

లేచి గుమ్మం వద్దకు వెళ్లింది లాస్య. గేటు తీసుకుని వస్తున్న షణ్ముఖసాయిని లోపలికి ఆహ్వానించింది.

అతను సోఫాలో కూర్చున్న తర్వాత కొద్దిక్షణాలు అలాగే నిలబడింది.

టీపాయ్ మీద ఉన్న ఆంధ్రభూమి మంత్లీ అందుకుని తిరగేయసాగాడు.

"మంచినీళ్లు తీసుకు వస్తాను" అతనితో చెప్పి వంటగదిలోకి వెళ్లింది.

తల్లి టీ తయారుచేస్తోంది.

"ఇద్దరూ కలిసి బయటికి వెళ్లాలనుకుంటున్నారా? భోజనం చేసి వెళ్లండి" సంబరపడుతూ అంది.

అమ్మ మాటలకు ఆశ్చర్యపోయింది లాస్య.

లోకం పోకడ అలా ఉండడం వల్ల అతనితో కలిసి తాను బయటికి వెళ్లబోతున్నానని అమ్మ ఊహిస్తోందని గ్రహించింది.

"ఊహూ! ఎక్కడికీ వెళ్లాలనుకోలేదు. అతను కొద్దిసేపుండి వెళతారు. నువ్వు ఇంతకుమించి ఏమీ చేయకు" అంది మంచినీళ్ల గ్లాసు, టీ కప్పులు ట్రేలో అమర్చుతూ.

కొద్దినిమిషాల తర్వాత అతని ఎదుట ట్రే వుంచుతూ "టీ తీసుకోండి" అంది.

ఏలకుల సువాసనతో రుచిగా ఉన్న టీ త్రాగారు ఇద్దరూ.

పనిమీద బయటికి వెళ్లిన లాస్య తండ్రి ఇంటికి చేరుకున్నాడు.

కాబోయే మామగారిని చూసి పలకరింపుగా నవ్వుతూ సోఫాలో నుండి లేచి నిలబడ్డాడు సాయి.

"కూర్చో బాబూ" మర్యాదగా రెండు మాటలు మాట్లాడి లోపలి గదిలోకి వెళ్లాడు లాస్య తండ్రి.

"బయల్దేరదామా?" అన్నాడు షణ్ముఖసాయి.

"ఎక్కడికి?" అడిగింది.

"ఎక్కడికైనా ఫర్వాలేదు. సరదాగా బయటికి వెళ్లి వద్దాం"

పగటి పూట పదకొండు గంటలైనా బయట వాతావరణం చల్లగా, ఆహ్లాదకరంగా ఉంది. ఎండ మచ్చుకైనా లేదు.

"కొద్దిసేపు డాబా మీద కూర్చుందాం రండి" అంది.

వంట గదిలోకి వెళ్లి అమ్మతో చెప్పి మెట్ల వైపు దారితీసింది.

ఆమె మాట కాదనలేక కాస్త నిరుత్సాహంగా లాస్య వెనుక మెట్లు ఎక్కాడు.

మార్బుల్ స్టోన్‌తో పరిశుభ్రంగా ఉన్న బెంచి వైపు చూపిస్తూ "కూర్చోండి" అంది.

అతను కూర్చున్న తర్వాత బెంచీమీద కాస్త దూరంగా కూర్చుంది.

"మన పెళ్లికి ఇంకా నలభై ఐదు రోజుల టైమ్ వుంది. ఇవాళ సరదాగా బయటికి వెళ్లివద్దాం అన్నారు కదా! పెళ్లయ్యే వరకు ఇలాగే తిరుగుదామా?" నెమ్మదిగా అడిగింది.

"అలాగే" హుషారుగా అన్నాడు.

అతను కోరుకుంటున్నది అదే!

"మరి పెళ్లయ్యాక?" ప్రశ్నించింది.

"పెళ్లయిన తర్వాత కూడా తిరుగుతాం" నవ్వాడు. ఆమె ఎందుకలా అడుగుతోందో అతనికి అర్థం కాలేదు.

"మరి పెళ్లయిన తర్వాతే మనం కలిసి ఎక్కడికైనా వెళితే బాగుంటుంది కదా!" అంది తల వంచుకుని అరచేతిలో ఎర్రగా పండిన గోరింటాకు వైపు చూసుకుంటూ.

తనతో కలిసి ఇప్పుడు బయటికి రావడం ఆమెకు ఇష్టం లేదని గ్రహించాడు.

ఒకవేళ ఇంట్లో పెద్దవాళ్లు అభ్యంతర పెట్టారేమో అనిపించింది.

"మీ నాన్నగారితో నేను చెబుతాను" అన్నాడు.

లాస్య పెదవులపై దరహాసం మెరిసింది.

"మనం కలిసి బయటికి వెళ్లినా మా అమ్మ, నాన్న ఎలాంటి అభ్యంతరం చెప్పకపోవచ్చు. కానీ నాకే ఇష్టం లేదు" అంది.

తల్లిదండ్రులు అడ్డు చెప్పకపోయినా తనతో బయటికి రావడానికి ఆమె ఎందుకు సుముఖత చూపడం

## 'ప్రియ'మైన ప్రియాంక!

బాలీవుడ్‌లో నంబర్ వన్ హీరోయిన్ అనిపించుకోకపోయినా యాడ్ వరల్డ్‌లో అత్యధిక ఆదరణ గల తారగా ఇప్పుడు తనదైన క్రేజ్‌ని సొంతం చేసుకుంది ప్రియాంకా చోప్రా. ఆమె నటించిన చిత్రాలు గత ఏడాది 8 విడుదలైతే వాటిలో రెండు (దోస్తానా, ఫ్యాషన్) మాత్రం సూపర్ హిట్టయ్యాయి. ఈ ఏడాది కూడా ఆమె తన చిత్రాలు కనీసం ఆరైనా విడుదలయ్యేలా ప్లాన్ చేసుకుంటోందిట. ఇటు సినిమాల్లో బిజీగా వుంటూనే బ్రాండ్ అంబాసిడర్ తనదైన పాపులారిటీని పెంచుకుంటోంది ప్రియాంకా చోప్రా.

లేదో అతనికి అర్థం కాలేదు.

"మనం కలిసి తిరుగుతుంటే తెలిసినవాళ్లు చూసి ఏమైనా అనుకుంటారేమో అని భయపడుతున్నావా? మనం కాబోయే భార్యాభర్తలం. ఇందులో తప్పేమీ లేదు" దగ్గరగా జరిగి ఆమె అరచేతిని తన చేతుల్లోకి తీసుకుంటూ అన్నాడు.

మృదువుగా చేతిని వెనక్కి తీసుకుంది లాస్యప్రియ.

అతనికి ఆశాభంగంగా అనిపించింది.


తన స్నేహితుల్లో ఇద్దరు ముగ్గురు పెళ్లి కుదిరిన ప్పటి నుండి ముహూర్తం రోజు వరకు కాబోయే వధు వుతో చెట్టాపట్టాలేసుకుని రెస్టారెంట్లకు వెళ్లడం, సినిమా లకు, షికార్లకు వెళ్లి జాలీగా గడపడం అతనికి తెలుసు. కాబోయే భార్యాభర్తలు గంటకోసారి సెల్‌ఫోన్‌లో స్వీట్ నథింగ్స్ చెప్పుకోవడం, జోరుగా ఎస్ఎమ్ఎస్‌లు చేయడం చూస్తూనే ఉన్నాడు.

ఒక ఫ్రెండ్ అయితే వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న కాబోయే భార్యకోసం వీకెండ్‌లో వెళ్లి రోజంతా ఆమెతో అక్కడ గడిపి నూతనోత్సాహంతో తిరిగి వచ్చే వాడు. ఈ విధంగా దాదాపు రెండు, మూడు నెలల పాటు ఆమె చుట్టూ తిరిగాడు.

కాబోయే శ్రీమతితో కలిసి తిరుగుతున్న స్నేహితు లను చూసి షణ్ముఖసాయి మనసు కూడా అలాంటి అనుభూతి కోసం పరితపించసాగింది. అనుకోని విధంగా అదే నగరంలో ఉంటున్న లాస్యప్రియతో పెళ్లి కుదరడంతో అతని మనసు ఉత్సాహంగా గంతులు వేసింది.

షణ్ముఖసాయికి, లాస్యప్రియకు పెళ్లిచూపులు జరి గిన నాలుగు రోజులకే నిశ్చయతాంబూలాల వేడుక జరిగింది.

బంధుమిత్రుల సమక్షంలో కనులపండువగా జరి గిన ఎంగేజ్‌మెంట్ ఫంక్ష న్‌లో ముగ్ధమనోహరంగా తన పక్కన కూర్చున్న లాస్యప్రియను చూసి అతని హృదయం మోహ నరాగం ఆలపించింది. పెళ్లి జరిగే వరకూ ఆమెతో కలిసి తిరగాలని, బోలెడన్ని కబుర్లు చెప్పు కోవాలని మనసు తొంద రపెడుతోంది.




"నీ మొబైల్ నంబర్ చెప్పు" అన్నాడు జేబులో నుండి సెల్‌ఫోన్ తీస్తూ.

ఆమె నవ్వి ఊరుకోవడంతో మళ్లీ అడిగాడు.

తల అడ్డంగా ఊపింది కాని నంబర్ చెప్పలేదు. అందరి ముందు తనతో మాట్లాడడానికి సిగ్గుపడు తోంది కాబోలు అనుకుని ఊరుకున్నాడు.

మర్నాటి నుండి సాయంత్రాలు ఆమెతో కలిసి గడ పబోతున్నానన్న ఊహ అతని మనసులో గిలిగింతలు పెట్టింది.

ఇప్పుడు లాస్య తన కోరికను కాదనడంతో నిరా శగా అనిపిస్తోందతనికి.

"సాయంత్రం పూట ఆఫీసు ముగిశాక నీతో కలిసి తిరగాలని ఎంతగా ఊహించుకున్నానో తెలుసా? ఎంగేజ్‌మెంట్ అయితే సగం పెళ్లి అయిపోయినట్లే అని పెద్దవాళ్లు చెబుతారు. అయినా కూడా నాతో కలిసి బయటికి రావడా నికి భయపడుతున్నావుకదూ!" కవ్వింపుగా మాట్లాడాడు. తాను అలా మాట్లాడినందుకైనా రోషంతో ఆమె అంగీకరిస్తుందనుకున్నాడు.

అతని ఊహ తారుమారైంది.

ప్రశాంత వదనంతో ఉందామె. "మీరు ఎలా అను కున్నా ఫర్వాలేదు"


కొద్ది నిమిషాల సేపు లాస్యప్రియ ముఖంలోకి అలాగే చూస్తూండిపోయాడు.


తన మాట కాదన్నందుకు ఆమె మీద కోపం రాలేదు సరికదా మనసులో కలిగిన బాధ మటుమాయ మైంది.

"యువర్ మొబైల్ నంబర్ ప్లీజ్" అన్నాడు సెల్‌ఫోన్

## సన్నబడిన సుస్మిత

మొన్నామధ్య జరిగిన ఫిలింఫేర్ అవార్డుల ఫంక్షన్‌లో సుస్మితాసేన్‌ని చూసినవాళ్లంతా ఆశ్చర్యపోయారు. కారణం కొంతకాలంగా పబ్లిక్ ఫంక్షన్‌లలో అంతగా కనపడని సుస్మి తలో వచ్చిన మార్పు. బక్కపల్చగా తయారైన సరికొత్త సుస్మితని చూసినవాళ్లు ఇంత సన్నబడ్డా రేంటీ? అని అడిగితే- ముసిముసిగా నవ్వేసిందే తప్ప నోరుమెదపలేదు మరి. ప్రస్తుతం సుస్మితకి బాయ్‌ఫ్రెండ్స్ కూడా లేరట. కొత్త బాయ్‌ఫ్రెండ్ కోసమే సుస్మిత మారిన గెటప్ అని చెవులు కొరి కేసుకుంటున్నారు బాలీవుడ్ జనాలు.






చేతిలోకి తీసుకుని.

తల అడ్డంగా ఊపింది చెప్పను అన్నట్లు.

ఆమెను బలవంత పెట్టడం అతనికి ఇష్టం లేకపోయింది.

“పెళ్లయిన తర్వాత ఇస్తావా?” హాయిగా నవ్వాడు.

అతని నవ్వుతో శృతి కలిపింది అవునన్నట్లుగా. లాస్య చేతిని స్పృశించబోయి ఆగిపోయాడు.

కొద్దిసేపటిక్రితం ఆ పని చేసినప్పుడు లాస్య మృదువుగా చేతిని విడిపించుకోవడం గుర్తొచ్చింది.

“మనం మళ్లీ ఎప్పుడు కలుసుకుంటున్నాం?” అడిగాడు.

“మీరే చెప్పండి”

“పెళ్లిలో” తన ప్రశ్నకు తనే సమాధానం చెప్పాడు.

“కరెక్ట్‌గా చెప్పారు” అభినందించింది.

“అరగంట నుండి నీతో మాట్లాడుతున్నాను. ఆ మాత్రం కూడా నీ అభిప్రాయాలు తెలుసుకోలేనా?”

కళ్ళు పెద్దవి చేసి ఆశ్చర్యంగా చూసింది కాని మాట్లాడలేదు.

“నీ మొబైల్ నంబర్ తెలుసుకోవడం పెద్ద కష్టమైన విషయమేమీ కాదు. కానీ తెలుసుకునే ప్రయత్నం చేసి నీకు ఇబ్బంది కలిగించను” అన్నాడు.

“థాంక్స్” అంది.

“నిన్నటి ఎంగేజ్‌మెంట్ సిడిలో నువ్వు ఎంత బాగున్నావో తెలుసా?” చక్కటి రూపురేఖలతో ఉన్న ఆమె వైపు తదేకంగా చూస్తూ అన్నాడు.

“మీరు కూడా బాగున్నారు”


మరో రెండు నిమిషాల్లో ఇద్దరూ కిందికి దిగి వచ్చారు.

ఆమె తల్లిదండ్రుల వద్ద సెలవు తీసుకుని గేటు వైపు నడిచాడు.

వారం రోజుల తర్వాత లాస్యప్రియ టూ వీలర్ మీద వెళుతున్నప్పుడు ట్రాఫిక్ సిగ్నల్ వద్ద కనిపించాడు. ఆమె వైపు ఆరాధనగా చూశాయతని కళ్లు.

మరు నిమిషంలో ట్రాఫిక్ క్లియరైంది.

ఆ తర్వాత మరోసారి కనిపించాడతను. నవ్వాడు కాని పలకరించడానికి ప్రయత్నించలేదు.



☆ ☆ ☆

పెళ్లయిన మర్నాడు రాత్రి-

పూర్వీకుల నాటి పట్టెమంచం మీద నవ వధువుకు చేరువగా కూర్చున్నాడతను.

“ఇక ఎలాంటి అభ్యంతరాలు లేవు కదూ!” అన్నాడు.

తలెత్తి అతని వైపు చూసి నవ్వింది.

ఆమె అరచేతులను ఇష్టంగా తన చేతుల్లోకి తీసుకుని రెండు చెంపలకు అనించుకున్నాడు. కొద్దిసేపటి తర్వాత లాస్య చెక్కిలిపై పెదవులతో మృదువుగా స్పృశించాడు.

గుండె ఝల్లుమంది లాస్యకు.

షణ్ముక సాయి పెదవులు ఆమె నుదుటిమీద, అధరాలపైన, మెడ వంపులోను స్పృశించాయి. నవ వధువును నెమ్మదిగా హత్తుకున్నాడు.

పరవశంగా కళ్లు మూసుకుంది. ఆమె చేతులు అప్రయత్నంగా అతన్ని పెనవేసుకున్నాయి.

చాలాసేపటి తర్వాత ఒకరిపక్కన మరొకరు పడుకున్న తర్వాత అన్నాడు.

“మధురమైన ఈ అనుభూతి కోసమే పెళ్లికి ముందు నాతో కలిసి బయటికి రావడానికి అభ్యంతరపెట్టావు కదూ!”

“ఈ అనుభూతి గురించి నేను ఆలోచించలేదు. పెళ్లికి ముందు కలిసి తిరగడం నాకు ఇష్టం లేదు. అందుకే నిర్మొహమాటంగా మాట్లాడాను. నా అభిప్రాయాన్ని గౌరవించినందుకు థాంక్స్” అంది బి.టెక్ చదివి ఉద్యోగం చేస్తున్న 22 ఏళ్ల లాస్యప్రియ.

భర్త భుజం మీద ఇష్టంగా తల పెట్టుకుని పడుకుందామె.

“పెళ్లయ్యాక మనం కలిసి గడపబోయే అందమైన రోజుల్ని ఊహించుకుంటూ నీ ఫోటో చూస్తూ ఈ నెలా పదిహేను రోజులు గడిపాను. ఒకరినొకరు కలుసుకోకుండా, పలకరించకుండా మధురమైన ఊహల్లో గడిపి ఈరోజు ఇలా చేరువ కావడం చాలా థ్రిల్లింగ్‌గా ఉంది” అన్నాడు భార్యను మరింత దగ్గరగా హత్తుకుంటూ.

☆

## పాపం సిమ్రాన్!

సిమ్రాన్ రీఎంట్రీ కాస్త హట్టహాసంగానే జరిగినా అంతే వేగంగా తిరోగమనం పాలైంది. పెళ్లికి ముందు ఎంత క్రేజ్ వుండేదో పెళ్లిచేసుకుని, బిడ్డ తల్లయిన తర్వాత సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించి ఫెయిలైంది సిమ్రాన్. టీవీలోనూ అపజయాన్నే చవిచూసింది. దాంతో నిర్మాతగా మారి సినిమాలు తీద్దామనుకున్న సిమ్రాన్ తమిళంలో క్రేజ్ వున్న హీరోలు విజయ్, విశాల్‌లను సంప్రదించిందిట. కానీ వాళ్లు తమ కాల్షీట్లు ఖాళీలేవన్నారట నిర్మొహమాటంగా. దీంతో ఇప్పుడు చిత్రనిర్మాణం కూడా విరమించుకుందామనే నిర్ణయానికొచ్చిందిట.